

ప్రసంగిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

ఎంఐఎంకు తొత్తులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్

● బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఎంఐఎం పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించకుండా కుట్రలు పన్నుతున్నాయని మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి విమర్శించారు. పార్టీ పిలుపు మేరకు ఈనెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు 'సేవాపక్షం-2025' పేరుతో చేపట్టబోయే కార్యక్రమాలపై మంగళవారం మన్సూరాబాద్‌లోని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాపక్షం జిల్లా కోకన్వీనర్ నూకల పద్మారెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ 17న తెలంగాణ విమోచన దినోత్సవం, దేశ ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు, విశ్వకర్మ జయంతి ఉత్సవాలు, 25న పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి, అక్టోబరు 2న మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీల జయంతి ఉత్సవాలు ఉన్నాయన్నారు. విమోచన దినోత్సవానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నందున పెద్ద ఎత్తున నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సేవాపక్షం మన్సూరాబాద్ కన్వీనర్ లింగాచారి, బీజేపీ మన్సూరాబాద్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి, నాయకులు మొరిశెట్టి సంతోష్‌కుమార్, నాంపల్లి రామేశ్వర్, పాతూరి శ్రీధర్‌గౌడ్, మంగారెడ్డి, కవితారెడ్డి, ఎడ్ల అమరేశ్వర్‌ముదిరాజ్, నీమ సోమనాథ్, సాయిరాం గౌడ్ తదితరులు ఉన్నారు.

నాగోల్ బీజేపీ కార్యాలయంలో...

సేవాపక్షం-2025లో భాగంగా నాగోల్ డివిజన్ బీజేపీ కార్యాలయంలో డివిజన్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సేవాపక్షం జిల్లా కోకన్వీనర్ నూకల పద్మారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేంద్రనాథ్‌యాదవ్‌లు విచ్చేసి మాట్లాడారు. సమావేశంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు పంగ శ్రీకాంత్, సేవాపక్షం నాగోల్ కన్వీనర్ పాల్వాయి సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

ఫొటో ఎక్స్‌పో-2025 పోస్టర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నార్సింగ్‌లో జరగనున్న ఫొటో ఎక్స్‌పో-2025 పోస్టర్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆవిష్కరణ చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫొటోలు మధుర జ్ఞాపకాలన్నారు. కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ యువ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, దిల్‌సుఖ్‌నగర్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఐతరాజు శ్రీనివాస్, కార్యదర్శి సుంకర అశోక్, కోశాధికారి కొత్త శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి అలీసాయబ్, సోను కుమార్, అంజన్‌కుమార్, బద్రీనాథ్, ప్రదీప్, నబీ, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.


విజయపురికాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి అంజన్

డ్రైనేజీ లైన్ వేరు చేయాలి : కార్పొరేటర్

ఎల్బీ నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): విజయపురికాలనీలో వర్షపునీటి కాలువ నుంచి డ్రైనేజీ లైన్‌ను వేరు చేయాలని కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ జలమండలి అధికారులకు సూచించారు. మంగళవారం జలమండలి అధికారులతో కలిసి విజయపురికాలనీలో ఆమె పర్యటించారు. వర్షపునీటి నాలాలో డ్రైనేజీ లైన్ కలపడం వల్ల వీఎంహోం స్థలంలో మురుగు వరదలా వచ్చి చేరుతోందన్నారు. దీంతో దోమలు వృద్ధి చెంది దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంగళవారం జలమండలి అల్కాపురి డీజీఎం రవివర్మ, మేనేజర్ రాజు, జేటీఓ సంతోష్, జీహెచ్ఎంసీ ఏఈ ప్రశాంతి, విజయలతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. వెంటనే వర్షపునీటి నాలా నుంచి డ్రైనేజీ పైప్‌లైన్‌ను వేరు చేయాలన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యో): జాతీయ స్థాయి అత్యా పత్య క్రీడలకు పెద్దఅంబర్‌పేట్‌లోని రాజశ్రీ విద్యామందిర్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు నిహాంత్‌రెడ్డి, లక్ష్మీగురుదీక్ష, భావన ఎంపికైనట్లు స్కూల్ కోచ్ నీలేష్ తెలిపారు. ఆగస్టు 10న సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో వారు ఉత్తమ ప్రతిభకనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 19 నుంచి 21 వరకు మహారాష్ట్ర మల్కాపూర్‌లో జరగనున్న 8వ జాతీయ స్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లు చెప్పారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా అత్యా-పత్య క్రీడా సంఘం అధ్యక్షుడు పోచారం సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మైలారం ప్రభాకర్, స్కూల్ చైర్మన్ సిద్దంకి జగన్‌మోహన్‌రెడ్డి హెచ్‌ఎం రాజేశ్వరితో పాటు ఉపాధ్యాయులు.. ముగ్గురు విద్యార్థులను అభినందించారు.

అతివేగానికి నిండు ప్రాణం బలి

● డివైడర్‌ను ఢీకొన్న బైక్, యువకుడి మృతి


అక్షిత్‌రెడ్డి (ఫైల్)

సరూర్‌నగర్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహన వేగాన్ని నియంత్రించలేక డివైడర్‌ను ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతిచెందాడు. మరో యువకుడికి గాయాలయ్యాయి. మీర్‌పేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ-మీర్‌పేట్ రోడ్డులో సోమవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఉదంతం జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. ఆదిభట్ల సమీపంలోని మమ్మరాజ్‌గూడకు చెందిన ఎడ్ల అక్షిత్‌రెడ్డి(20) మీర్‌పేట్.. ప్రశాంతిహిల్స్‌లో గల అమ్మమ్మ వద్ద కొంత కాలంగా ఉంటున్నాడు. సోమవారం రాత్రి తన స్నేహితులతో కలిసి నగరానికి వెళ్లాడు. మంగళవారం తెల్లవారుజాము ఒంటి గంట తర్వాత తిరిగి స్నేహితుడు రాజారామ్‌తో కలిసి తాను బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. వారు ప్రయాణిస్తున్న వాహనం అభినవ్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ఎదుట వేగంగా వచ్చి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో అక్షిత్‌రెడ్డి, రాజారామ్(21) ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. ఈ క్రమంలో తలకు బలమైన గాయాలై అక్షిత్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. రాజారామ్‌కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మీర్‌పేట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్షిత్ మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం కోసం ఉస్మానియాకు తరలించారు. క్షతగాత్రుడిని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించండి

కొత్తపేట, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): వాహన ప్రయాణంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపుడి సూచించారు. మంగళవారం రామాంతపూర్ జెడ్‌పీహెచ్ఎస్ నుంచి 48 మంది విద్యార్థులు రాచకొండ చిల్డ్రన్స్ ట్రాఫిక్ ట్రైనింగ్ పార్కును సందర్శించారు. సిబ్బంది రమేష్ వారికి ట్రాఫిక్ రూల్స్ వీడియోలు ప్రదర్శించారు.

మద్యంమత్తులో వాహనాలు నడపడం నేరం

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపుడి తెలిపారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిలో 49 మందిని 49 మంది కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం టీటీఐ లెక్చర్ హాల్‌లో టీటీఐ ఇన్‌స్పెక్టర్ ఎస్‌పీఓ అమరవర్ధన్‌రెడ్డి, ఎస్ఐ ఎస్‌పీఓ అల్లూరయ్య కౌన్సెలింగ్ ఇచ్చారు.

సమస్య శాశ్వత పరిష్కారానికి పాలసీని రూపొందిస్తాం

● టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్


మంత్రి శ్రీనివాస్‌కు సమస్యను వివరిస్తున్న మధుయాష్కీ

వనస్థలిపురం, చంపాపేట,సెప్టెంబరు 16(ఆంధ్ర జ్యోతి): రాబోయే మూడు, నాలుగు నెలల్లో 118 జీవో సమస్య శాశ్వత పరిష్కారానికి పాలసీని రూపొందించబోతున్నామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం, నాగోల్ డివిజన్.. 118 జీవో బాధిత కాలనీవాసులతో కలిసి ఆయన మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. హుడా అప్రూవల్‌తో పాటు గతంలో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ అనుమతులు తీసుకొని ఇళ్లు నిర్మించుకున్న కాలనీల్లో 2007 నుంచి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ఇళ్ల, ప్లాట్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వం హడావిడిగా, తప్పుల తడకతో 118 జీవోను తీసుకురావడంతో కట్టుకున్న ఇళ్లకు విలువలేకుండా పోయిందని, బ్యాంకు లోన్లు కూడా రావడం లేదన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న 22ఏ నుంచి బాధిత కాలనీలను తొలగించి సమస్యకు పరిష్కారం చేపట్టాలని కోరామన్నారు. స్పందించిన మంత్రి పొంగులేటి.. మూడు, నాలుగు నెలల్లో సమస్యకు శాశ్వత పరిష్కారం చేపడుతామని హామీ ఇచ్చినట్టు మధుయాష్కీ పేర్కొన్నారు. కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, సుజాత నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, కాంగ్రెస్ నాయకులు పి.గణేష్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,కొండోజు శ్రీనివాస్, పలు కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభలో ఎంపీ ఈటల, కార్పొరేటర్లు ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, శ్రీవాణి

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు

● ఎంపీ ఈటల రాజేందర్

ఎల్బీనగర్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సరూర్‌నగర్ జడ్‌పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభ మంగళవారం లింగోజిగూడ జ్యోతిక్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఈటల రాజేందర్ అన్నారు. ఒక్క గురువులకే విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దగలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉమాదేవిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డీఈఓ సుశీందర్‌రావు, అరుణోదయ కళాకారిణి, టీయూఎఫ్ నేత విమలక్క, బీజేపీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు ఆకుల శ్రీవాణి అంజన్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, బీజేపీ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్, పవన్‌అఖిల్, ఎంఈఓలు బాసునాయక్, పీఈఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డిలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి


మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతి పత్రం అందజేస్తున్న సుజాతనాయక్

చంపాపేట, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): వరదనీటి కాలువల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాతనాయక్ విన్నవించారు. రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. నిధుల మంజూరు అంశంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు. కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మధుయాష్కీ గౌడ్ సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని కార్పొరేటర్ సుజాతనాయక్ పేర్కొన్నారు.


దేవీ నవరాత్రుల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్, ప్రతినిధులు

22 నుంచి దేవీ నవరాత్రులు

ఎల్బీనగర్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): ఆర్కేపురంలోని కుర్తాళపీఠం శ్రీప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం దేవి నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని భక్తుల సమక్షంలో ఆయన ఆవిష్కరించారు. కుర్తాళం పీఠాధిపతులు జగద్గురువులు సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి, ఉత్తరాధికారి దత్తేశ్వరానంద భారతి స్వామి వారల ఆశీస్సులతో ఈ నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయన్నారు. నవరాత్రులలో రోజూ ఉదయం 6.30 గంటలకు అమ్మవారికి విశేష 18 రకాల ద్రవ్యాలతో అభిషేకం, 10.30 గంటలకు మహిళలచే కుంకుమార్చన, సాయంత్రం 6 గంటలకు అమ్మవారు ప్రతిరోజు విశేష అలంకరణలో భక్తులకు దర్శనము ఇస్తారన్నారు.

'మెస్ చార్జీలు చెల్లించాలి'

చాదర్‌ఘాట్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లతో పాటు మెస్‌చార్జీలు, హాస్టల్ భవనాలకు అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్‌తో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేష్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం అసోసియేషన్ గ్రేటర్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ నిర్మల సతీష్ మహజన్ అధ్యక్షతన ముసారాంబాగ్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద విద్యార్థులతో ర్యాలీగా తరలివచ్చి నిరసన నిర్వహించారు.

సేవా సంఘం మండల అధ్యక్షుడిగా రంగయ్య

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడిగా లష్కర్‌గూడకు చెందిన గుండె రంగయ్య నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంఘం బలోపేతానికి, కార్మికుల హక్కుల సాధనకు తన వంతు ప్రయత్నిస్తానన్నారు.

ఆటోస్టాండ్ స్థలం కబ్జా కాకుండా కాపాడాలి

చంపాపేట, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ చౌరస్తాలో ఉన్న ఆటోస్టాండ్ స్థలం కబ్జా కాకుండా కాపాడాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు యం.నరేష్ విన్నవించారు. మంగళవారం జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లికార్జున్‌కు వారు వినతిపత్రం అందజేశారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఆకట్టుకున్న సంగమం-2025

చాదర్‌ఘాట్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు సంగమం-2025 పేరుతో మంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్ మాట్లాడారు. విద్యార్థులు కృషి పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి, కామర్స్ హెచ్ఓడీ శేఖర్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎల్‌వీటీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

● బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్‌లోని సిద్ధార్థ స్కూల్ నుంచి డీపీఎస్ స్కూల్ వరకు చేపడుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ లచ్చిరెడ్డి మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవైష్ణవ శ్రీకృష్ణాష్టమి

● అలరించిన నిఖిత కూచిపూడి నృత్యం


కూచిపూడి నృత్యం ప్రదర్శిస్తున్న నిఖిత

హయత్‌నగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ.. మునగనూరు రామానుజన్‌నగర్ కాలనీలో ఉన్న గోవిందక్షేత్రంలో శ్రీవైష్ణవ శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణుడికి 25 కలశాలతో అభిషేకం నిర్వహించారు. శ్రీకృష్ణదాసులైన పరమహంస పరివ్రాజకులు, అపర రామానుజులు అయిన త్రిదండి శ్రీరామ చంద్ర రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీకృష్ణ అష్టోతర శతనామా పూజ, చప్పన్ భోగ్ (56 రకాల ప్రసాదముల నివేదన)లు జరిగాయి. కుమారి బడుగు నిఖిత కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను అలరించింది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి


వేణుగోపాలస్వామికి నవకలశ అభిషేకం చేస్తున్న అర్చకులు

కొత్తపేట, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): శ్రీవైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించి స్నేహపురి పద్మావతీ గోదా సమేత వేంకటేశ్వరాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు, భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా అర్చకస్వాములు శ్రీకృష్ణుడికి నవకలశ అభిషేకం చేశారు. భక్తులు విష్ణు సహస్ర, శ్రీకృష్ణ అష్టోత్తర నామపారాయణం గావించారు. ఆలయంలో ఉట్టి కొట్టే కార్యక్రమం, స్వామి వారి పల్లకీ సేవ ఉల్లాసంగా నిర్వహించారు. విశేష వేడుకల్లో స్నేహపురి కాలనీ భక్తులు సహా పరిసర కాలనీల భక్తులు పాల్గొన్నారు.


వెంకటరమణకు నివాళులర్పిస్తున్న ఎల్బీనగర్ ప్లానర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

వెంకటరమణకు నివాళి

ఎల్బీనగర్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ ప్లానర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. వెంకటరమణ అకాల మరణం తీరనిలోటని ప్లానర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్కాజిగిరి కుమార్ అన్నారు. మంగళవారం సరూర్‌నగర్‌లో జరిగిన సంతాపసభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాతెల్లి సాయినాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు ఆకుల అరవింద్‌కుమార్, బేర బాలకిషన్, సుభాష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, అభిలాష్‌గౌడ్, సిల్వేరి అనీల్‌కుమార్, సుధాకర్, బండి నరేందర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరకాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గండు ధనంరెడ్డి, ప్రవీణ్, కృష్ణాగౌడ్, అరుణ్‌గౌడ్, సుంకరి ప్రశాంత్‌గౌడ్, చిరంజీవి, విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | రాజు : 99854 02786